కర్నూలు | నంద్యాల వార్త
5 మే , 2024 ఆదివారం పేజీలు 4

## టిడిపి ప్రభుత్వంలోనే.. పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం..

**- కర్నూలు టిడిపి అభ్యర్థి టీజీ భరత్**

కర్నూలు న్యూసిటి, మే 4, ప్రభాతవార్తః విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తమ ప్రభుత్వంలో తప్పకుండా పరిష్కరిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లోని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ అమరావతి అద్వర్యంలో చంద్రబాబు గెలుపు..పెన్షనర్ల పిలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీజీ భరత్‌తో పాటు ఎంపీ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్సీ బిటి నాయుడు, గౌరు వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు గెలుపు...పెన్షనర్ల పిలుపు కరపత్రాలు అవిష్కరించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే అందరు తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. అన్ని రంగాల ప్రజలు ఈ ఐదేళ్ళలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తమ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇక కర్నూలులో తన పనితీరు ఇంత వరకు ప్రజలు చూడలేదన్నారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నగరాన్ని అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ఎన్నికల సమయంలో తమపై సృష్టించే లేనిపోని తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. తాము సేవచేసేందుకు రాజకీయాల్లో ఉన్నట్లు టీజీ భరత్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పూర్ణచంద్రరావు, ఏపీ సెక్రటేరియేట్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షులు గురువయ్య, మెడికల్ ఎంప్లాయిస్ మాజీ అధ్యక్షులు విస్‌డమ్ చౌదరి, కర్నూలు జిల్ల రిటైర్డు ఎంప్లాయిస్ అధ్యక్షులు సుబ్రమణ్యం, కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు కృష్ణఫర్, రిటైర్డు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దు చెక్ పోస్టుల్లో.. ప్రత్యేక నిఘా : కలెక్టరు

**నంద్యాల, మే 4,ప్రభాతవార్తప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల నేపద్యమెలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టుల వద్ద ప్రత్యేకమైన నిఘా పెట్టాలని జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు అన్నారు. శనివారము మద్యహ్నాము పట్టణ శివారు ప్రాంతాల్లోని చెరువు కట్ట తమ్మరాజుపల్లెవద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను కలెక్టరు అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ పార్లమెంటు అసెంబ్లీ, ఎన్నికలు సమీపిస్తున్న నేపద్యములో సరిహద్దు ప్రాంతాల్లోని చెక్ పోష్టుల వద్ద న్తియము అప్రమత్తంగా జాగ్రత్తగా ఉంటూ విదులు నిర్వర్థిచాలిని సిబ్బందిని అదేశించారు. చెక్ పోస్టు టీంలకు కేటాయించిన బాద్యతులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వాహనాలను క్షుణంగా తనికీ చేస్తూ ఓటర్లను ప్రలోహ పెట్టి నగదు, మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకువెల్లె వాహనాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిబందనలకు విరుద్ధంగా నగదు, నగలు తరలిస్తే సీజ్ చేయాలన్నారు. రూ 50000వేలకు మించి నగదు పెద్ద మొత్తంలో నగదు అభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబందిత పత్రాలు ఉండాలని సూచించారు.



## ఒక్క ఓటు అని వదిలేస్తే.. అధికారమే తారుమారు..!

**- భవిష్యత్తు నిర్ణయించేది ఆ ఒక్క ఓటే..!**





ఓటరు ఓటు విలువ తెలుసుకో...మనం ప్రయాణించాల్సిన బస్సో, రైల్లో తప్పిపోతే కాస్త అలస్యమైన, మరసటిరోజైనా గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. అదే ఓటు వేయకపోతే మళ్లీ ఐదేళ్లవరకు ఆ అవకాశం మనం కోల్పోయినట్లే అవుతుందని రాజకీయ మేధావి వర్గం పేర్కొంటున్నారు. మనది ఒక్క ఓటు కదా అని నిర్లక్ష్యం చేస్తే ఐదుసంవత్సరాలు నిర్లక్ష్యానికి గురువుతాం. మన అభివృద్ధిని కోల్పోతాం. ఒక్క ఓటు తేడాతో ఎన్నో సంచలనాలు కేంద్రంలోను, రాష్ట్రంలోను చోటుచేసుకున్నాయి. ప్రభుత్వాలు కూలిపోయిన సంఘటనలున్నాయి. ఎందరికో అధికారాలు దూరం అయ్యాయి. చేతికి అందివస్తాయన్న అవకాశాలు రాకుండా పోయాయి. ఒక్క ఓటుతో ఉన్నత పదవులు అలంకరించిన వారు ఉన్నారు.

**నంద్యాల విద్య, మే 4, ప్రభాతవార్తః**

ఈనెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిఒక్క ఓటరు తమ యొక్క ఓటును వినియోగించుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన అవసరముందని రాజకీయ పండితులు పేర్కొంటున్నారు. మన రాష్ట్రంలోను ఒక్క ఓటుతోను అధికారం సాధించుకున్న సంఘటనలు న్నాయి.అలాగే 1999లో ఒక్క ఓటుతో దివంగత నేత మాజీ ప్రధాని వాజ్‌పేయి అధికారం కోల్పోయారు. రాజస్థాన్ శాసన సభ ఎన్నికల్లో 2008లో ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు సిపి జోషి ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. ఆయన గెలిస్తే ముఖ్యమంత్రి వరించేది. కాబట్టి ఓటరు నీకున్న ఒక్క ఓటుకు అంత శక్తి ఉందేమో అలోచించి ఓటు వేయడం మనవంతు బాధ్యతగా గుర్తించాలి. నీ ఒక్క ఓటే సంచలనం సృష్టించవచ్చు మీ భవిష్యత్తును మార్చుకోవడానికి ఆయుధం అనే ఓటును ఐదు సంవత్సరాల కోకసారి ఉపయోగించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల కమిషన్ కూడ సూచిస్తుంది.

## వడదెబ్బతో.. వృద్ధురాలు మృతి



**కొత్తపల్లి, మే 3,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో గురువగళ్ళ శేషమ్మ(95) వడదెబ్బ తగిలి మృతిచెందింది. శుక్రవారం మధ్యాహ్నా మండుటెండ సమయంలో పనిమీద బయటికి వెళ్ళి వచ్చిందని అప్పటి నుండి తీవ్ర అశ్వస్థతకు గురి అయిందని కోలుకోలేక శనివారం మృతి చెందినట్లుగా కుటుంబీకులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే వైకాపా నాయకులు సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, సామిరెడ్డి, ముర్తుజావలి మృత దేహాన్ని సంధర్శించి నివాళీలు అర్పించారు.

## శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి రూ.2.19 లక్షల ఆదాయం

**బేతంచెర్ల, మే 4, ప్రభాతవార్తః**

ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి, శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి శనివారం రూ.12,19,345లు ఆదాయం చేకూరినట్లు ఈఓ రామాంజనేయులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలన్ని కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం టికెకట్లు, లడ్డు ప్రసాద విక్రయాలు, కేశఖండన టిక్కెట్లు, వివిధ సేవలకు లీజులు, బాడుగలు, విరాళాల రూపంలో భక్తులు స్వామి అమ్మవార్లకు ఈ మొత్తాన్ని చెల్లించినట్లు ఈఓ తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా చలువ పందిర్లు, ఏర్పాటు చేయడం జరిగింది.



## మే 6,7,8 తేదిల్లో హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు డా.జి సృజన**

**కర్నూలు, మే 4, ప్రభాతవార్తః**

మంచానికే పరిమితమై ఇంట్లో నుంచి బయటకు రావడానికి వీలు లేని వృద్దులు, దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను జిల్లాలో ఈనెల 6,7,8 తేదిల్లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు డా.జి సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితా ప్రకారం 85 సంవత్సరాల వయసుపైబడిన వారు, దివ్యాంగులుగా గుర్తింపుబడి పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసే పరిస్థితుల్లో లేనివారికి హోం ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. జిల్లాలో మొత్తం 997 మందికి హోం ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టరు పేర్కొన్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహణకు మొబైల్ పోలింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్ పోలీస్ అధికారి వీడియో గ్రాఫర్ ఉంటారన్నారు. రహస్య ఓటింగ్ పద్దతిలో హోం ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని ఓటింగ్ కంపార్టుమెంట్‌లో ఓటరు పోస్టల్ బ్యాలెట్‌లో వారి ఓటును మార్పుచేస్తారని కలెక్టరు తెలిపారు. హోం ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని పోటీలో ఉండే అభ్యర్థులకు కూడ తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే హోం ఓటింగ్ ఓటర్లకు వారి ఇంటికి ఏ తేదిలో వచ్చి ఓటు వేయించుకుంటామని సమాచారాన్ని కూడ మెసెజ్ రూపంలో, బూత్‌లెవెల్ స్థాయి అధికారుల ద్వారా ముందుగానే తెలియజేయడం జరుగుతుందని కలెక్టరు వివరించారు.

**అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా హోం ఓటింగ్ కొరకు ధరఖాస్తు చేసుకున్న వివరాలుః**

137- కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం -53, (2) 138-పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం -159, (3) 142-పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 118 మంది, (4) 143 కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 127, (5) 144 ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం 171 మంది, (6) 145 మంత్రాలయం నియోజకవర్గంలో 78, (7) 146 అధోని అసెంబ్లీ నియోజకవర్గంలో 63, 147 ఆలూరు నియోజకవర్గంలో 228 మొత్తం 997 మంది ఓటర్లు హోం ఓటింగ్ ప్రక్రియ కొరకు 60 మొబైల్ పోలింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ బందోబస్తు నడుమ హోమ్ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టరు పేర్కొన్నారు.



## సుమారు రూ.54 లక్షల భారీ మద్యం పట్టివేత

**- ఇద్దరు ముద్దాయిలు అరెస్టు**

**నంద్యాల క్రైం, మే 4, ప్రభాతవార్తః**

నంద్యాల నియోజకవర్గం ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భారీ మద్యం పట్టుకున్నారు. ఇతర రాష్ట్రాలకు మద్యాన్ని తరలిస్తున్న నేపథ్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. నంద్యాల జిల్లాలో గాజులపల్లె చెక్‌పోస్టు వద్ద సుమారు రూ.54 లక్షల విలువగల మద్యం పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి శనివారం మద్యం పట్టివేతపై విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. అక్రమంగా ఇతర రాష్ట్రాలకు మద్యం తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలు జితేంద్ర రాజ్‌కుమార్, గిద్వాణి మహారాష్ట్ర, రాజేష్ మీనా ఉజ్జాని జిల్లా మధ్యప్రదేశ్‌లను అరెస్టు చేసి వారి నుండి సుమారు రూ.54 లక్షల విలువగల భారీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎస్‌డిపిఓ రవీంధ్రనాధ్‌రెడ్డి, సిఐ శివకుమార్‌రెడ్డి, మహానంది మండలం గిద్దలూరు రోడ్డులో గల ఆంజనేయ కొట్టాల గ్రామం గాజులపల్లె చెక్‌పోస్టు వద్ద ముద్దాయిలు ట్రక్కు లారీ నందు అక్రమంగా ఎన్‌పిఎల్ మద్యంను గోవా నుండి విజయవాడ ఆర్‌జె 09జేడి7840 అను లారీ ట్రక్‌లో రవాణా చేస్తుండగా వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 888 రాయల్ బ్లూ, మల్టీవిస్కీ 180 ఎంఎల్ , గోవా విస్కీ 900 బాక్సులు, మొత్తం విలువ సుమారు రూ.54,43,200ల సరుకును తెల్లని సంచులతో కూడిన పశువుల దాణాలో కప్పబడి సదరు ట్రక్కులో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రవీణ్‌కుమార్, డిఎస్పీ రవీంద్రనాధ్‌రెడ్డి, తాలూక ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌రెడ్డి, గోస్పాడు ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, కేంద్ర సాయుధ బలగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతన్నలు జాగ్రత్త..!

**: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీ ఆస్తులకు ఎసరు పెట్టనుంది : మాండ్ర**



**నందికొట్కూరుటౌన్, మే 4, ప్రభాతవార్త :**

రాష్ట్రాన్ని అప్పుల కుంపటిలోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వ దృష్టి చివరికి దేశానికి వెన్నముక అయిన రైతన్న ఆస్తులపై పడిందని, రైతన్నలు జాగ్రత్తగా ఉండకపోతే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో స్థిరాస్తులను దోచుకునే కుట్ర జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు చేరిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెవెన్యూ వ్యవస్థ చాలా పటిష్టంగా ఉండేదని, అలాంటి రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పుల పేరుతో రైతన్న ఆస్తులకే టోకరా వేసే ప్రణాళిక వైసీపీ ప్రభుత్వం వేస్తుందన్నారు. రైతులు అనుభవించే పూర్వపు ఆస్తులకు సంబంధించి, ప్రస్తుతం కొనుగోలు చేసి సాగులో వున్న భూములకు సంబంధించి ఏదైనా రుణాలు తీసుకోవాలన్నా, వాటిని విక్రయించాలన్నా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముసుగులో రైతులను దోచుకునే కుట్ర జరుగుతుందన్నారు. ఈ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోతే సొంత ఆస్తులపై కూడా రైతులకు అధికారం లేకుండా పోయే పరిస్థితి నెలకొనవచ్చన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్మోహన్‌రెడ్డి రాజధాని అమరావతిని విచ్ఛిన్నం చేశారని, మూడు రాజధానులు నిర్మిస్తామంటూ ప్రకటించి ఐదేళ్ల పాలన ముగిసినా ఈ రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళ స్థితికి తెచ్చారన్నారు. మద్యం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి సొంతంగా వింత బ్రాండ్లు తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా నాసిరకం మద్యం ఏరులై పారేలా చర్యలు తీసుకున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇసుక మాఫియాను నడిపించారన్నారు. నదీ తీర ప్రాంతాల్లో లభించే ఇసుకను కూడా స్థానికులు వాడుకోకుండా ఎక్కడో సుదూర ప్రాంతాల నుంచి ఇసుకను తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అభివృద్ధి అనే మాట వైసీపీ హయాంలో మీసమెత్తు కూడా కన్పించలేదన్నారు. పరిపాలనపై అనుభవం లేకపోవడం ఆర్థిక పరిస్థితులపై అంచనా వేయలేకపోవడంతో నేడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, కౌన్సిలర్లు భాస్కరరెడ్డి, జాకీర్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు

**గూడూరు, మే 4,ప్రభాతవార్త ః**



గూడూరు పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా సాగాయి. గత వారం రోజులనుంచి ప్రారంభమైన స్వామి జాతర ఉత్సవాలు ఎంతో ఘనంగా సాగుతున్నాయి. ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి జనం భారీతా తరలివచ్చారు. ఈ ఉత్సవాలల్లో భాగంగా సాగిన స్వామి రథోత్సవ కార్యక్రమాలు ఎంతో కన్నుల పండుగులా సాగాయి. ఈ వేడుకల సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వామి సన్నిధికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,గూడూరు నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్లు అస్లాం,లక్ష్మన్న,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎల్.వెంకటేశ్వర్లు,పట్టణ కౌన్సిలర్లు ఖలీల్, మద్దిలేటి, నందకిశోర్, టీచర్ కిశోర్,విజయుడు,బజారి,కో ఆప్షన్ మెంబర్ మదార్,సొసైటీ డైరెక్టర్ సత్యాలు,పత్తిరంగడు,వైకాపా నాయకులు ప్రవీణ్,రవిప్రతాప్,ప్రభాకర్,హబీబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదోనికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాక

**ఆదోని,మే 4,ప్రభాతవార్త**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేడు ఆదోనికి వస్తున్నాడని ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథి,తెదేపా జిల్లా ఇంచార్జ్ తిక్కారెడ్డి తెలిపారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆదోనికి వస్తున్నారని ఆయన హెలికాప్టర్‌లో ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ నందు 3గంటలకు ల్యాండ్ అవుతారని అనంతరం అక్కడి నుండి గంట సేపు తిక్కస్వామి దర్గా సర్కిల్ మీదుగా రోడ్ షో నిర్వహించి నాలుగు గంటల నుంచి 5గంటల వరకు బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా దేశ, రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసుకోవాలంటే బిజెపితోనే సాధ్యమని ఆదోని అభివృద్ధి కోసం కేంద్రం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి కూడా ఆదోని అభివృద్ధి చేస్తామని పార్థసారథి అన్నారు. అలాగే ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.



## అధికారంలోకి వచ్చిన వెంటనే జియన్‌యస్ కాలువలో సిమెంటు లైనింగ్ తొలగిస్తా-బిసి

**: కడప జిల్లా కోసం నంద్యాల జిల్లా రైతుల మెడమీద కత్తి : మూడు మండలాలల్లో మైనింగ్ సమస్యను తీరుస్తాం**

**నంద్యాల, మే 4,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్రంలో జూన్ నెలలో తెలుగు దేశం పార్టి అధికారములోకి వస్తున్నది చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రయాణ స్వీకారము చేసిన వెంటనే జియన్‌యస్ కాలువలోఏర్పాటు చేసిన సిమెంటు లైనింగ్ తొలగించి ఇక్కడి రైతల కళ కళలను తీరుస్తానని మాజీ యంయల్ఎ తెలుగు దేశం పార్టి అభ్యర్థి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. శనివారము అయన ప్రబాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ కడప జిల్లాలోని రైతు కోసం నంద్యాల, కర్నూలు రైతుల మెడమీద కత్తి పెట్టి జియన్‌యస్‌యస్ కాలువలో కిందిబాగాన సిమెంటు లైనింగ్ నిర్మాణము చేపట్టడముతో రెండు జిల్లా రైతులు నానా అవస్థలు పడ్డారని చెప్పారు. కేవలము అక ఒకడి రైతుల కోసం ఇక్కిడి రైతులు విల విలాడే విదముగా చేశారని అరోపించారు. సహజంగా కాలువల నిర్మాణము చేయు సమయంలో కింద బాగానా ఎవరు కూడా లైనింగ్ పూల పూయరు దీనితో కాలువ అరంభము నుండి ఉన్న అయా గ్రామాల రైతుల పొలాల్లో తేమ శాతము పెరుగుతుంది, ఒక పర్యాయము వర్షము అనుకూలించడక పోయిన పంటలు ఎండి పోవు,అలాగే భూమితో తేహ శాతము పెరగడముతో అయా గ్రామాల్లో ఉన్న బోర్ల యందు నీటి నిల్వాలు అదికముగా ఉంటాయి. దీనితో ఇక్కడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అలా చేయకుండా ఏకంగాకిందబాగానిక చుక్క నీరు ఇంకి పోకుండా కాలువలలో పారే మొత్తం నీరంతా కడప జిల్లాకు తరలించ డానికి య్యూము పాన్నారని అరోపించిరు. ఇక్కడున్న యంయల్ఎ కాటసాని దానిగురించి ఏ నాడు పట్టించుకున్న పాపాలేదు.ముగ్గురు నలుగురు పుణ్యాన వచ్చిన పదవిని కాపాడుకున్నారు తప్న అబివృద్ధి రైతుల గురించి పట్టించుకోలేదన్నారు. తాము అదికారములోకి వచ్చిన వెంటనే అ కాలువల్లో ఉన్న సిమెంటు లైనింగ్‌నపు ఎక్కడ అవసరము అయితే అక్కడ తొలగిస్తామన్నారు. అలాగే నియోజక వర్గంలో ఉన్న అవుకు, కొలిమిగుండ్ల బనగానపల్లె మండలాల్లో ఉన్న మైనింగ్ రాయల్టి సమస్యను పరిస్కరిస్తామన్నారు. దీనికి మా పార్టి అద్యక్షులు కూడా ఒకే చెప్పాడన్నారు. సంక్షమం పేరుతో ప్రజలను సర్వనాశము చేశారన్నారు. కేవలము బటన్ నోక్కాం అన్నడము తప్ప ఎంతమందికి లబ్ది పొందారనే దానిని ఏనాడు పట్టించుకోలేదనా న్నరు.గతములో మేము అమలు చేసినవాటినే పేర్లు మార్చి చేశారని చెప్పారు. నాడు ఫీజు రియంబర్ మెంటు ఇస్తే దానిని పేరు మార్చి అమ్మవడి అంటున్నారు. అది కూడా ఒక్కరికే ముందుగా రూ 15000అన్నారు ఒకె ఏడాదికి 1000కట్టింగ్ మరో ఏడాది 1000 మొత్తం రెండువేలు పోతే మిగిలేది 13000వేల అన్నారు అదికూడా 5 సంవత్సరాలకు మూడు పర్యాయాఉల మాత్రము అందించారని చెప్పారు. వాటిని కరెంటు బిల్లు 300 యూనిట్లని బొంకడము మీరు 7సార్లు కరెంటు చార్జిలు పెంచితే బిల్లు ఎందుకు అదికముగా రావు అన్నారు. మేము ఇస్తే ఇంట్లో ఎంతమంది ఉన్న అందరికి రూ 15000 అందిస్తామన్నారు. ఒక సంజామల మండలంలోని నొస్సం గ్రామం దేనికి ప్రసిది చెందినదో అక్కడి ప్రజలే చెబుతున్నారని ఎద్దేవ వేశారు. ఎవరైన పూర్వికుల పేరుతోనో అక్కడి ఉన్న ప్రసిద్ధ కట్టడాల పేరుతో వార్తల్లో ఎక్కుతారు కాఇన ఇక ఒకడి నాయకులు దానికి ప్రసిద్ధి చెందాడని అరోపించారు. ఈ ఎన్నికలల్లో ప్రజలు మా వెంటనే ఉన్నారు. మే 13 ఎప్పుడు వస్తుందా బిసిని ఎప్పునడు గెలిపించుకోవాలనే అలోచనలు ఉన్నారని చెప్పారు. ఈ సారి నవాబుల కోటలో తెలుగు దేశం పార్టి జెండ ఎగురుతున్నదని దీమా వ్యక్తం చేశారు.

## పేదల అభ్యున్నతే వైసిపి లక్ష్యం

- వైసిపిని ఆదరించండి అభివృద్ధి చేస్తాం



**దేవనకొండ,మే 4,ప్రభాతవార్త :** పేదప్రజల అభ్యున్నతే వైసిపి లక్ష్యమని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి,ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి,వైసిపి నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి,శశికళ అన్నారు. శనివారం మండలంలోని కుంకనూరు,నల్లచెలిమిల,ఎంకె కొట్టాల,తువ్వదొడ్డి,గుండ్లకొండ, గుడిమిరాళ్ల,తలమ ర్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైసిపి నాయకులు,కార్యకర్తలు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ప్రచారరథంపై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఓ వైపు సంక్షేమము మరోవైపు అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు నడిపించిందన్నారు. ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే జగనన్నను మరొకసారి గెలిపించుకుందామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో వైసిపిని ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సోదరుడు వెంకటేష్, జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు,నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి,దివాకర్‌నాయుడు,మద్దిలేటి నాయుడు,మదన్‌మోహన్‌రెడ్డి,గఫూర్,రాజారెడ్డి,నల్లచెలిమిల మల్లికార్జున,మద్యాహ్నామయ్య,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,మల్లికార్జున రెడ్డి, బసవరెడ్డి, రుద్రరెడ్డి,పరమేష్,రంగన్న,జగదీష్,లింగప్ప,వెంకన్న,గోవిందరాజులు,గోసి మల్లికార్జున,రాజన్న,టోపి యూసుఫ్‌భాష,చంద్రన్న,ప్రతాప్, తిరుమలేష్,ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం..

- రూ.1లక్ష ఆస్తినష్టం - గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు

**ఆదోని,మే 4,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మంత్రికి గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పు పెట్టారు. దీంతో గడ్డివాము దగ్ధమైందని రైతు రామాంజనేయులు,పార్వతమ్మలు విలేకర్లకు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల కోసం ఏర్పాటు చేసుకున్న పశుగ్రాసాన్ని గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో రాత్రి సమయంలో కాలిపోయిందని రైతులు దాదాపు రూ.1లక్ష నష్టం వాటిల్లిందని ప్రభుత్వం మాపై దయుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.



# నిప్పుల..కొలిమి..!

**: 5 జిల్లాల్లో తీవ్ర వడగాలులు.. : బయటకు రావాలంటే జంకుతున్న జనాలు**



**కర్నూలు, మే 04, ప్రభాతవార్త :** ఎండలతో నిప్పుల కుంపటిని తలపిస్తుంది. చాలా చోట్ల రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండ తీవ్రతతో చాలా జిల్లాలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాలలో నమోదవుతున్న పరిస్థితి ఉందని వాతావరణ శాఖ తాజా హెచ్చరికలతో అర్థం అవుతుంది. తాజాగా పలు ప్రాంతాలలో 45 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత పదేళ్లలో ఏప్రిల్ చివరి వారంలో ఇన్ని చోట్ల ఇంత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే మొదటిసారి. గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన అధికారులు ఎండ సమయాల్లో బయటకు వెళ్లకూడదని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.

మండుతున్న ఎండలతో నిప్పుల కొలిమిని తలపిస్తుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న పరిస్థితులు బయటకు వెళ్లాలంటేనే భయాందోళన కలిగిస్తున్నాయి రాయలసీమ ప్రాంతాలలో అత్యధికంగా 45 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడం రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తుంది. 11 దాటిందంటే రోడ్లన్నీ నిర్మానుష్యం. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు బద్దలు కొడుతూ ఏప్రిల్ నెలలోనే నమోదయ్యాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణ శాఖ ప్రజలు అలర్ట్ గా ఉండాలని సూచిస్తుంది. 11 దాటిందంటే రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసుకోవడానికి కూడా జనాలు ఉదయం లేదా సాయంత్రం బయటకు వెళుతున్న పరిస్థితులు ఉన్నాయి. రానున్న రెండు రోజుల్లో చాలా చోట్ల 46 డిగ్రీలు, ఆపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

రానున్న రెండు మూడు రోజుల్లో 13 జిల్లాలలో తీవ్రమైన వడగాలులు వీస్తాయని అంటున్నారు. మే ఆరవ తేదీ నుంచి పరిస్థితి మరింత తీవ్రంగా ఉండనుందని హెచ్చరిస్తున్నారు. ఎండలు, వడగాలుల దెబ్బకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి ఉదయం 8గంటల నుంచే సూర్యుడు నిప్పులు కక్కుతుండటంతో పాటు వడగాల్పులు వీస్తుండటం తో ప్రజలు బయటకు రావడానికే జంకుతున్నారు. వారం రోజుల క్రితం వరకు జిల్లాలో 45.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జిల్లాలో రెడ్ అలెర్ట్ ప్రకటించారు... కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా పెరిగి పోవడంతో రాతి వేళల్లో కూడా ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు.

వేసవి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 8 డిగ్రీల మేర అధికంగా నమోదవుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ తరుణంలో నైరుతి రుతుపవనాల గురించి వాతావరణశాఖ కీలక సమాచారాన్ని వెల్లడించింది. దక్షిణాసియా మొత్తం సాధారణంకన్నా ఎక్కువగా వర్షాలు



కురుస్తాయని సౌత్ ఆసియా క్లైమేట్ అవుట్‌లుక్ ఫోరం తెలిపింది. పసిఫిక్ లో ఏర్పడిన ఎల్ నినో బలహీనపడి లానినో ఏర్పడుతోందని, ఆగస్టు-సెప్టెంబరు మధ్య ఇండియాలో సాధారణంకన్నా అధికంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. వేడెక్కిన ఉపరితల జలాలు ఎల్ నినో వల్ల పసిఫిక్ లో ఉపరితల జలాలు వేడెక్కి దేశంలో రుతుపవనాలను ప్రభావితం అవుతాయి. పొడి వాతావరణం, తక్కువ వర్షపాతం నమోదవడానికి అవకాశం ఉంది. లానినా అనేది దీనికి పూర్తి భిన్నం. రుతుపవనాల సీజన్ లో సాధారణంకంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ శాస్త్రవేత్త తెలిపారు. ఈ ఏడాది జూన్-సెప్టెంబరులో దక్షిణాసియాలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణంకన్నా అధికంగా వర్షాలు కురుస్తాయి. అయితే ఈశాన్య, తూర్పు, ఉత్తర ప్రాంతాల్లో తక్కువ వానలు కురుస్తాయి. ఒక మోస్తరుగా ఎల్ నినో పరిస్థితులు దక్షిణాసియాలోని చాలా ప్రాంతాల్లో సాధారణంకంటే గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈ అంచనాలను దక్షిణాసియాలోని తొమ్మిది వాతావరణ విభాగాలు సంయుక్తంగా రూపొందించాయి. దీనికి అంతర్జాతీయ నిపుణుల సహకారం కూడా తోడైంది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితులు ఒక మోస్తరుగా ఉన్నాయని, నైరుతి మొదటి సీజన్ కు తటస్తమవుతుందని ఎస్‌ఏఎస్సీ ఓఎఫ్ అంచనా వేసింది. రెండో దశ నాటికి లానినా పరిస్థితులు ఏర్పడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. హిందూ మహాసముద్ర ద్విధ్రువ పరిస్థితులు భారత్‌లో రుతుపవనాలకు అనుకూలంగా ఉన్నాయి అనే కోణంలో శాస్త్రవేత్తలు పరిశీలన జరుపుతున్నారు. ఉత్తరార్థ గోళంలో మంచు కవచం తక్కువగా ఉండటంతో వర్షాలు బాగా కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

# శ్రీశైల దర్శనం.. సకలపాపహరణం..!



**కర్నూలు, మే 4, ప్రభాతవార్తః**

ఇక్ష్వాకులు, రెడ్డి రాజులు, చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి, పెమ్మసాని, విజయనగర లాంటి రాజులు ఎందరో సేవలు చేసిన మహాక్షేత్రం.పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు పూజలు చేసిన శ్రీమల్లికార్జునుని పవిత్రధామం. శ్రీశైల దేవస్థానమునకు రక్షణ కొరకు కొందరు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ఒక భాస్కర క్షేత్రము %ౌ3ం% శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠాలలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది.

**శాసనాధారాలు :** శ్రీశైలం చరిత్రకు ఆధారాలుగా ఉన్న శాసనాల్లో మొదటిది సా.శ.6వ శతాబ్ది నాటిది. ఆరవ శతాబ్ది నాటి మైసూరులోని కదంబరాజుల తాల్గుండి శాసనంలో మొదటిసారి శ్రీశైలం పేరు కనిపిస్తోంది.

**సాహిత్యాధారాలు:** తెలుగు, తమిళ, కన్నడ గ్రంథాల్లో దీని ప్రశంస విస్తారంగా కనిపిస్తోంది. సా.శ. 6, 7 శాతాబ్దాల నాటి తమిళ శైవ గ్రంథం తేవరంలో అప్పర్, సుందర్, నమ్మందర్ అనే పేర్లున్న భక్తకవులు శ్రీశైలాన్ని గురించి గానం చేశారు. తిరుప్పాపురం (శ్రీపర్వతం) అని పేర్కొన్నారు. సా.శ.14వ శతాబ్దం నాటి శైవకవియైన పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రములో కరమొప్పు దక్షిణ కైలాసము అంటూ శ్రీశైలాన్ని కీర్తించారు.తెలుగు సాహిత్యంలో తొలి యాత్రాచరిత్రగా పేరొందిన కాశీయాత్ర చరిత్రలో శ్రీశైలం 1830ల నాడు ఎలా ఉందన్న వివరాలు దొరుకుతున్నాయి. 1830లో చెన్నపట్టణం నుంచి కాశీకి యాత్రగా వెళ్ళిన గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య ఆ ఏడాది జూన్ 16 నాటికి శ్రీశైలం చేరుకున్నారు. ఆయన వ్రాసిన దాని ప్రకారం 1830ల్లో ఈ ప్రాంతం కందనూరు నవాబు అధీనంలో ఉండేది. శ్రీశైలం కొండమీద వాసయోగ్యమైన పరిస్థితులు లేకపోవడమూ, క్రూరమృగాల భీతి ఉండడంతో ఈ ఆలయాల అర్చకులు, కందనూరు నవాబు తరఫున యాత్రికుల నుంచి హాశ్శీలు తీసుకునే ముసద్దీలు ఆత్మకూరు పట్టణంలో కాపురం ఉండేవారు. ఉత్సవాలకు వచ్చే సాధారణ భక్తులకు ఒక్కొక్కరికీ రూ.7, గుర్రానికి రూ.5, అభిషేకానికి రూ.3, వాహనోత్సవం చేయిస్తే ఉత్సవపు సెలవులు కాక రూ.43, దర్పణసేవోత్సవానికి రూ.3 ప్రకారం నవాబుకు చెల్లించాల్సివచ్చేది. శ్రీశైలానికి వెళ్ళే నాలుగు బాటల్లో ఆత్మకూరు బాట తప్ప మిగిలిన దారులు ఉత్సవాలు కాని సామాన్యమైన దినాల్లో వెళ్లేందుకు వీలే లేని స్థితిలో ఉండేవి. చెంచువాళ్ళ భయం, అడవి జంతువుల భయం విస్తరించివుండేది. చెంచువాళ్ళు ఆటవికులైనా అప్పట్లో చాలామంది దారినపోయే యాత్రికులను యాచించి తినే అలవాటు పడ్డారని వ్రాసుకున్నారు. ప్రతిరోజూ పల్లకీసేవ జరిగేది. చైత్రమాసంలో భ్రమరాంబ అమ్మవారికి తామసపూజలు జరిగేవి. అర్చకులు ఒకరొకరు మార్చి మార్చి డ్యూటీలు చేసుకునేవారని ఉంది.%ౌ4ం

**స్థల పురాణం :** పూర్వం అరుణాసురడు అనే రాక్షసుడు ఈ ప్రపంచాన్ని పరిపాలించేవాడు. అతను చాలా కాలం పాటు గాయత్రీ మత్రం జపిస్తూ బ్రహ్మ కోసం తపస్సు చేసి ద్విపాదాలచే, చతుష్పాదాలచే మరణం లేకుండా వరం పొందాడు. వరం ప్రభావంతో భయపడిన దేవతలు ఆదిశక్తిని ప్రార్థించారు. అమ్మవారు ప్రత్యక్షమయి అరుణాసురుడు తన భక్తుడని గాయత్రీ మంత్రం జపిస్తున్నంతవరకు అతనిని ఎవరూ ఏమీ చేయలేరని చెపుతుంది. తర్వాత దేవతలు పధకం ప్రకారం దేవతల గురువు అయిన బృహస్పతిని అరుణాసురుని దగ్గరికి పంపిస్తారు. అరుణాసురుడు దేవ గురువు బృహస్పతి రాక గురించి ఆశ్చర్యం వ్యక్త పరుచగా, బృహస్పతి అందుకు నమాధానంగా ఇద్దరం ఒకే అమ్మవారిని గాయత్రీ మంత్రంతో పూజ చేస్తున్నామని, కాబట్టి ఈరాకలో వింత ఏమి లేదని చెపుతాడు. అందుకు అరుణాసురుడు దేవతలు పూజ చేసే అమ్మవారిని నేను ఎందుకు పూజ చేయాలని అహంకరించి గాయత్రి మంత్రం జపాన్ని మానేస్తాడు. దానికి కోపించిన ఆదిశక్తి భ్రమర (తుమ్మెద) రూపం ధరించి అసంసాఖ్యకంగా భ్రమరాలని సృష్టిస్తుంది. ఆ భ్రమరాలు అరుణాసురుడిని అతని సైన్యాన్ని సంహరిస్తాయి.

కృతయుగమున పుత్రార్థియై ఘోరతప మాచరించిన శిలాద మహర్షికి పరమేశ్వరానుగ్రహంబున జన్మించిన నందికేశ్వర, పర్వతనామ ధేయులగు కుమార రత్నములు తమతీర్వతపోగ్ని జ్వాలలచే త్రిలోకంబుల గడగడలాడించి పరమేశ్వరుని ప్రత్యక్షము గావించుకొనిరి. వారిలో నందీశ్వరుడు ప్రమథగణాధిపత్యమును, ఈశ్వర వాహనత్వమును వరములుగా బడెసెను. పర్వతుడు తాను పర్వతాకారముదాల్చుదునని, తన శిఖరముపై పరమేశ్వరుడు త్రిశత్కోటి దేవతలతో ప్రమథులతో సర్వతీర్థక్షేత్ర రాజములతో స్వయంభూ లింగరూపమున పార్వతీ సమేతుడై వెలయవలయునని, తన శిఖర దర్శన మాత్రంబుననే జనులకు ముక్తి నొసంగ వలయునని వేడుకొనిన నాటినుండి శ్రీశైలము మహా మహిమోపేతమై ప్రఖ్యాతి గాంచింది. శ్రీశైలమని పేరువచ్చుటకు గల కారణము- కృతయుగాంతమున గల 'సుమతి' నామధేయుడగు మునీంద్రుని పుత్రికామణియగు 'శ్రీ' తన ఉగ్రతపంబుచే ఈశుని మెప్పించి ' ఈ పర్వతమున ఎల్లకాలము నాపేరు ముందునిడి ప్రజలు పిలుచు నట్లు పరమేశుని వరమనుగ్రహింవమని ప్రార్థించి, సఫల మనోరథురాలైనప్పటి నుండి ఈ పర్వతము శ్రీ పర్వతమనియు, శ్రీశైలమనియు వ్యవహరింపబడింది.



**స్వామికి మల్లికార్జున నామ ధేయము కలుగుటకు కారణం:**

శ్రీశైల సమీపమందలి మల్లికాపుర మహారాజగు చంద్రగుప్తుడు శత్రువిజేతయై, స్వదేశానికి ద్వాదశ వర్షానంతరము మేగుదెంచి, పరమేశ్వరానుగ్రహ సంజాతయు, అపురూప లావణ్య పుంజమును, తన పుత్రికా రత్నమును అగు చంద్రమతి గాంచి కామించెను.ఎవరెన్ని విధముల వలదని వారించు చున్నను వినక మోహవివశతచే కామాంధుడై అనుచితముగా ప్రవర్తింప ఆమె తప్పించుకొని శ్రీశైలమునకేగి శివుని మల్లికా కుసుమంబుల బూజించి ప్రత్యక్షము గావించుకొనినది. కామ్మంధుడగు తన తండ్రిని శిక్షించి, మల్లికాపురమున దగ్ధమొనరింప వలసిన దనియు, తనకు దృఢమగు శివభక్తినొసగి సర్వజన భజనీయుడగు, అంబారూపంబు నొసగి మల్లికార్జునాఖ్యచే పరమేశ్వరుడు సుప్రసిద్ధిడు కావలెనని వరములు కోరినది.అది మొదలు మల్లికార్జునడు అను పేరుకలుగుట, చంద్రమతి భ్రమరకీటక న్యాయమున అంబా స్వరూపముగా భ్రమరాంబ నామమున సర్వలోక భజనీయుడగుట జరిగింది.పరమేశ్వర శాప దగ్ధమై మల్లికాపురము నిర్మూలన అగుటయు, చంద్రగుప్తుడు పచ్చబండై పాతాళ గంగలో బడుటచే ఆజలము పచ్చగా మారుటయు జరిగింది.

# తేదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**బనగానపల్లెరూరల్, మే4, ప్రభాతవార్త:** గడిచిన ఐదేళ్లల్లో ఈ వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని మళ్లీ మన రా ష్ట్రం అభివృద్ధి చెంది పూర్వవైభవం రావాలంటే అది తేదేపాతోనే సాధ్యమవుతుందని తెలుగుయువత మాజీ అధ్యక్షులు కొంగని పవన్‌కుమార్ యాదవ్ అన్నారు. అదే విధంగా తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిష్ఠాత్మకంగా సూపర్‌సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సూపర్‌సిక్స్ పథకాలతోనే అన్ని వర్గాల ప్రజల జీవితాలు మెరుగుపడడంతోపాటు రాష్ట్రానికి నిజమైన సంక్షేమంతోపాటు అభివృద్ధి జరుగుతుందన్నారు. శనివారం పట్టణంలోని 109వ బూత్ పరిధిలో గల చింతమానుమఠం, రాంభూపాల్‌నగర్ ఏరియాల్లో పవన్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన తేదేపా ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని ప్రజలకు తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు తేదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మహాశక్తి పథకం ద్వారా 18 నుంచి 59 సంవత్సరాలలోపు మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1500ల చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా మహిళలు ప్రయాణించేందుకు ఉచిత బస్సు సౌకర్యాన్ని తేదేపా కల్పిస్తుందన్నారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తుందన్నారు. అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు పెట్టుబడి సాయాన్ని తేదేపా అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుటుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు యువగళం నిధి ద్వారా నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడంతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో కలిపి మొత్తం 20లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి సంపదను పెంచడం జరుగుతుందన్నారు. తేదేపా అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావునా మే 13న జరగబోయే పోలింగ్‌లో తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుని నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే బనగానపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించాలంటే బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బనగానపల్లె పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసింబాబు, నంద్యాలపార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి, బచ్చు భాస్కర్, వెంకటేశ్వర్లు, శేఖర్, ఉసేని, జయన్న, చిన్నన్నా, ఇమామ్, సుబ్బకిట్టు, గౌండా భాస్కర్, గూడ మద్దిలేటి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వేసుకోండి



**బిజినవేముల(కోవెలకుంట్ల), మే 4, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎని న్నకల్లో మీ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సిఐ జయచంద్ర, యస్ఐ వరప్రసాదు చెప్పారు. మే 13న జరిగే పోలింగులో ఎని న్నకలు ప్రశాంత వాతావరణములో జరిపించేందకు అలాగే స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటర్లఉ భరోసా ఇవ్వడానికి శనివారము సిఐ, జయచంద్ర, యస్ఐవరప్రసాదు, రిజర్వు పోలీసులు కలిసి మండలంలోని బిజినవేముల, గుల్లదుర్తి గ్రామాల్లో కవాత్ నిర్వహించారు. ఈసందర్భముగా సిఐ మాట్లాడుతో ఎన్నికల్లో ఎవరి ఓటును వారు స్వేచ్ఛగా వేసుకోవడానికి అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## తెదేపాలోకి భారీగా చేరికలు



**ఎమ్మిగనూరు మే 4 ప్రభాతవార్త :** ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్దంగా ఉన్నారని టీడీపీ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనవారం ఆయన నివాసంలో గోనెగండ్ల మండల పరిదిలోని ఐరన్‌బండ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ముళ్ళ అన్వర్,పాండు రంగారెడ్డి,ముళ్ళ ఖాజ, డీలర్ చంద్రశేఖర్‌రెడ్డి,హుస్సేన్,కృష్ణరెడ్డి, ముళ్ళ చిన్నవలి, గొల్ల రాఘవేంద్ర,నజీర్‌సాహెబ్,గొల్ల నాగరాజు,మాదిగ మాణిక్యం,సుందరం వారి అనుచరులు దాదాపు 250 మంది టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,ముళ్ళ మాభాషా ఆధ్వర్యంలో బీవీ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారిని కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను సీఎం జగన్ సంక్షేమ పేరిట మోసం చేశారని అన్నారు.రాష్ట్రంలో గాని,ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గాని ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఎటువంటు అభివృద్ధి జగరలేదన్నారు.టీడీపీ,జనసేన,బీజేపీ, కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి మోసపోయామని తెలిపారు.తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.బీవీ జయనాగేశ్వరరెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రమేష్‌నాయుడు,ఐరన్‌బండ చిన్నపెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అధికార ఎమ్మెల్యేకు ఎదురుదెబ్బ....

**- చూడి గ్రామంలో వైసీపీని వీడి టీడీపీ బాట పట్టిన నాయకులు**



**కౌతాళంరూరల్, మే04, ప్రభాతవార్త;** మంత్రాలయం అధికార ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఎదురు దెబ్బ తగిలింది. మండలంలోని చూడి గ్రామంలో వైసీపీని వీడి పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీ బాట పట్టారు. ఈ మేరకు శనివారం చూడి గ్రామంలోఇంటింటా టీడీపీ ఎన్నికల్పరరచారం చేపడుతూ, చంద్రన్న ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, చూడి గ్రామానికి చెందిన సన్నప్ప, సురేష్, పూజారి, లచ్చప్ప, ఉసేని ఆధ్వర్యంలో 20 కుటుంఆలు హరిజన రాము, ఈరమ్మ, ఉలిగేష్, చిట్టెమ్మ, మారెప్ప, రంగస్వామి, ముత్తమ్మ, ఎలీషా, దేవరాజు, హెచ్.మారెమ్మ, నాగమ్మ, సుందర్, జాన్, సోనియమ్మ, నిర్మలమ్మ, మహేష్ తదితరులు పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ పార్టీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి గెలుపుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడివప్పగౌడ్, చిన్నసిద్ధయ్య, వెంకటపతిరాజు, సురేష్‌నాయుడు, తెలుగు యువత, బీజేపీ నాయకులు హనుమంతు, రవి, , రామంజిని, కురువ వీరేష్, రాజానంద్, మూకన్న తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం..




**ఎమ్మిగనూరు క్రైం, మే 04 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని శనివారం శ్రీ కృష్ణ హస్పిటల్ నందు హస్పిటల్ యాజమాని యు.కృష్ణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది.ముందుగా కర్నూలు కిమ్స్‌హస్పిటల్ హెచ్ఓడి డాక్టర్ మురళి, కిమ్స్ కన్సల్‌డెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్, జనరల్ మెడిసిన్ దివ్యలత, న్యూరాలజిస్ట్ డాక్టర్ బాబు రావు, జనరల్ సర్జన్ డాక్టర్ విజయ్, కిమ్స్‌మేనేజర్ డాక్టర్ ఆనంద్ కుమార్ ల అధ్వర్యంలో ఈ ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం బిఎల్ఎస్ కార్యక్రమం, సిపిఆర్ గురించి ఆర్ఎంపి వైద్యులకు అవగాహన కల్పించారు. ఎమ్మిగనూరు పరిసర ప్రాంత గ్రామీణ, పట్టణంలోని ఆర్ఎంపీలు దాదాపుగా 500 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వారందరికి ఈసీజీ, టూడీ ఈకో, షుగర్, బీపి పరీక్షలు ఉచితంగా చేసి ఆరోగ్య సలహాలు, జాగ్రత్తల పై అవగాహన కల్పించారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రజలకు నిర్వహించి నందుకు కిమ్స్‌హస్పిటల్ యాజమాన్యానికి పలువురు అభినందనలు తెలియచేశారు.ఈకార్యక్రమంలో వైద్యులు ఉస్మాన్, గణేష్, కృష్ణ, సలీమ్, ఆనందరావు పాల్గొన్నారు.

## బీసీ కుటుంబం ఆవుకు ప్రజలకు రుణపడి ఉంది

**ఆవుకు, మే 4, ప్రభాతవార్త:** ఆవుకు పట్టణంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ కుటుంబీకులు మాట్లాడుతూ ఆవుకు ప్రజలకు బీసీ కుటుంబం రుణపడి ఉందని తెలియజేశారు. శనివారం నిర్వహించిన ప్రజాగళంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు ప్రతి కుటుంబానికి వివరించడం జరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయ భాస్కర్‌రెడ్డి, మొట్ల రామిరెడ్డి, మనోరమారెడ్డి, బీసీ క్షీరారెడ్డి, బీసీ మౌర్యనాథ్‌రెడ్డిలకు పట్టణ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లను వారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని వారు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు ముష్టి రూ.7 వేలు వేసి సబ్సిడి విత్తనాలు ఇవ్వకుండా మోసం చేసిందని ఆవుకు పట్టణంలోని ప్రజలు వ్యవసాం మీద అధారపడి జీవనం సాగిస్తుందని ప్రజల జీవితం బాగుపడాలంటే టిడిపి అధికారంలోకి రావాలని వారు తెలిపారు. నియోజకవర్గంలో బీసీ జనార్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నీలి సాయిప్రతాప్, వెంకటరమణ నాయక్, తిరుమలనాయక్, జె శివుడు, కుమ్మెత్తి శ్రీనివాసులు, నీలి విజయభాస్కర్, మల్లి, డాన్ సూరి, మహేష్, జయచంద్ర, శంకర్, నీలి నరసింహా, తెలుగు మహేష్, తెలుగు గుర్రప్ప, తెలుగు సురేష్, తెలుగు మహేంద్ర, తెలుగు మనోజ్, తెలుగు వెంకటరమణ, తెలుగు బాష మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## జగన్ గుండె ధైర్యం చూసి వలస బాట పట్టిన టిడిపి జనం



**నందవరం, మే 4, ప్రభాతవార్త:** జనంలో ఉన్న జగన్ పథకాలకు మెచ్చి ప్రజలు జగన్‌వైపు చుస్తుంటే కొన్ని పార్టీల కూటమి కుట్రలతో ఎన్నికల్లో పోటికి దిగాయి. ఎన్ని కుట్రలు పన్నినా అదరకుండా బెదరకుండా ఒక్కడే పోటికి దిగిన జగన్ గుండె ధైర్యాన్ని చూచి హలహర్వి పంచాయితీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకమ్మ, మండల అధ్యక్షుడు శివారెడ్డి గౌడ్ అధ్వర్యంలో మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డితో పాటు సుమారు 500 కుటుంబాలు టిడిపిని వీడి వైసీపీ తీర్థం శనివారం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే పేద వర్గానికి..పెత్తందారు వర్గానికి జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో మరోమారు సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి బుట్టా రేణుకమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని అధికార పట్టం కట్టాలన్నారు. అంతేకాకుండా కరోనా కష్టకాలం కూడ ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్దిచేకూర్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని హార్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బుట్టా శివ, నీలకంఠ, వైఎస్సాసీపీ మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, హలహర్వి సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాసరెడ్డి, హలహర్వి గ్రామ పంచాయితీ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్_తలు తదితరులు పాల్గొన్నారు.

# బెలూం గుహల అందాలు






**కర్నూలు, మే 4, ప్రభాతవార్త:** బెలూం గుహలు పది లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడినవని నిపుణుల అభిప్రాయం. సా.శ..పూ. 4,500 సంవత్సరాల ప్రాంతంలో అక్కడ మానవుడు నివసించినట్లు గుహల్లో లభించిన మట్టిపాత్రల ద్వారా తెలుస్తోంది. 1884 లో మొదటిసారిగా రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనే ఆంగ్లేయుడు బెలూం గుహల ఉనికి గురించి ప్రస్తావించాడు.%ళ1ర% తరువాత దాదాపు ఒక శతాబ్దం వరకు వాటి గురించి ఎవరి ద్వారా ప్రస్తావన జరగలేదు. 1982లో డేనియల్ జెబోర్ నాయకత్వంలో గుహలకు సంబంధించిన జర్మన్ నిపుణుల బృందం వీటిని సందర్శించి, పరిశీలించింది. బెలూం గుహల ఉనికి గురించి ఈ బృందం ద్వారానే బయటి ప్రపంచానికి ప్రముఖంగా తెలిసిందని చెప్పవచ్చు. ఈ బృందానికి రామస్వామిరెడ్డి, చలపతిరెడ్డి, మద్దులేటి అనే ముగ్గురు స్థానికులు సహకరించారు. ఈ గుహలు భూగర్భంలో 10 కిలోమీటర్లు వరకు విస్తరించి ఉన్నాయని కనిపెట్టారు. 2002 ఫిబ్రవరిలో బెలూం గుహలను సందర్శించడానికి ప్రజలను అనుమతించారు. అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ గుహలను, చుట్టుప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పరుస్తోంది. 1985లో బెలూం గుహలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. 1999లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అధీనంలోకి వచ్చిన ఈ గుహలలో పర్యాటకుల కోసం 1.5 కిలోమీటర్ల దూరం వరకు సిమెంట్, స్లాబ్ రాళ్ళతో నడవటానికి అనుకూలంగా దారి నిర్మించారు.

**బుద్ధుని విగ్రహం :** సహజత్వానికి లోపం రాకుండా బెలూం గుహల అందాలు ద్విగుణీకృతమయ్యే విధంగా విద్యుత్ దీపాలను అమర్చారు. దిగుడు బావి మాదిరిగా ఉన్న ప్రవేశద్వారాన్ని పూర్తి రూపురేఖలు మార్చేసి, భూమికి 20 మీటర్ల అడుగున ఉన్న గుహల్లోకి వెళ్లేందుకు మెట్లు నిర్మించారు. గుహల లోపల పర్యాటకులు ఆక్సిజన్ కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు లోపలికి గాలిని పంపే ఆక్సిజన్ బ్లోయర్లు ఏర్పాటుచేశారు . గుహల్లోపల ఫౌంటెన్, కృత్రిమ కొలను ఏర్పాటు చేయటంతో, గుహలు మరింత అందాన్ని సంతరించుకున్నాయి. బెలూం గ్రామ సమీపంలో గల చదునైన వ్యవసాయ భూమి అడుగున ఈ గుహలు ఉన్నాయి. ఈ గుహలకు దిగుడు బావి వంటి మూడు దారులు ఉన్నాయి. మధ్యలో ఉన్న దారి గుహల్లోకి ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతోంది. ఈ గుహల్లోకి వెళ్లేదారి బిలంలా ఉంటుంది. దాంతో వీటిని బిలం గుహలుగా పిలిచేవారని, అదే పేరు కాలక్రమంలో బెల్లం గుహలుగా మారిందని భావిస్తున్నారు. బెలూం గుహలు విశాఖపట్నం జిల్లాలోని బొర్రా గుహల కంటే పొడవైనవి. వీటిలో పొడవాటి మార్గాలు, విశాలమైన ఛాంబర్లు, మంచినీటి గ్యాలరీలు మొదలైనవి ఉన్నాయి. బెలూం గుహల్లోని సా.శ..పూ. 4500 నాటి పాత్రల అవశేషాలు చూస్తే, వాటి పురాతనతత్వం అర్థమవుతుంది. గుహల పైకప్పు నుంచి కిందికి వేలాడుతున్న స్పటికాల వంటి శిలాకృతులను 'స్టాలక్ టైట్' లని, కింది నుంచి మొలుచుకొని వచ్చినట్లు కనపడే ఆకృతులను 'స్టాలగ్ మైట్' లని అంటారు. వీటి రకరకాల ఆకారాలను బట్టి, స్థానికులు వీటికి కోటిలింగాలు, మండపం, సింహద్వారం, పాతాళగంగ వంటి పేర్లు పెట్టి పిలుస్తున్నారు. సహజసిద్ధంగా ఏర్పడిన శివలింగం పర్యాటకులను భక్తిభావంతో ముంచుతుంది.

**ప్రయాణం :** బెలూం గుహలు కర్నూలు కు 110 కిలోమీటర్లు, హైదరాబాద్ కు 320 కిలోమీటర్లు, బెంగుళూరు కి కూడా 320 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. నంద్యాలకు 70 కిలోమీటర్లు, తాడిపత్రికి 35 కిలోమీటర్లు, జమ్మలమడుగుకు 75 కు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. బెలూం గుహలు చేరుకోవాలి అంటే కర్నూలు, నంద్యాల మీదుగా లేదా అనంతపురం జిల్లా తాడిపత్రి మీదుగా లేదా వైఎస్ఆర్ జిల్లా, జమ్మలమడుగు మీదుగా రోడ్డుమార్గం ద్వారా వెళ్లవచ్చు. రైలు ప్రయాణం ద్వారా అయితే తాడిపత్రి రైల్వే స్టేసన్ లో దిగి , అక్కడినుంచి రోడ్డుమార్గం ద్వారా చేరుకోవచ్చు. బెలూం గుహలు సందర్శించాక సమీపంలోని యాగంటి, బుగ్గ క్షేత్రాలను కూడా సందర్శించవచ్చు.



**FORMAT C-1**

(For Candidate to publish in news papers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536/2011 (public interest foundation and Ors Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate: **YALLAREDDY GARI BALANAGI REDDY**
S/o Late Y. Bheema Reddy, H.No.2/179, Kachapuram village, Mantralayam Mandal, Kurnool District.

Name of the Political Party: **Yuvajana Sramika Rythu Congress Party**

Name of the Election: **2024 General Elections**

Name of the Constituency: **145 Mantralayam Assembly**

| Sl. No. | Pending criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of the case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of the court & Date(s) of order(s) | Description of offences and punishment imposed |
| 1. | II Addl. Judicial First Class Magistrate court, Adoni | CC 22/18 Case is posted for trail | U/Sec. 177(b)1(a), 186,188,341 IPC, Sec. 127 & 134 of Representation of People Act, 1951, U/Sec.8(b) of A.P. Prohibition Act and Sec.53 of A.P.R.T.Act and Sec. 177 of MV.Act | Nil | Nil |

Sd/- YALLAREDDY GARI BALANAGI REDDY
145 Mantralayam Assembly

## కర్నూలును దేశంలోనే ఆదర్శనగరంగా

# తీర్చిదిద్దుతా - ఏఎండి ఇంతియాజ్

- కర్నూలును స్మార్ట్ సిటీగా రూపొందిస్తాం
- యువతకు ఉపాధి ఏర్పాటు
- మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల ఏర్పాటు
- అభివృద్ధి సంక్షేమం ఆదర్శంగా కర్నూలును తీర్చిదిద్దడం



**కర్నూలుకలెక్టరేట్,మే4,ప్రభాతవార్త:** నిర్దిష్ఠ ప్రణాళికలతో కర్నూలు నియోజకవర్గ అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేస్తూ మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచి కర్నూలు నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని కర్నూలు అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రిటైర్డ్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ పేర్కొన్నారు. శనివారం వైసీపీ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను అభ్యర్థిగా ప్రకటించిన తరువాత గత 50 రోజుల నుంచి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలను కలిసినప్పుడు పలు సమస్యలను తమ ముందుకు తెచ్చారని వారు చెప్పిన సమస్యలను గుర్తించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు, యువకులు డిగ్రీలు, ఇంజనీరింగ్‌లు చదివి ఉద్యోగావకాశాలులేక నిరుద్యోగులుగా ఉన్నారని వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటుచేసి శిక్షణ ఇస్తామని వివిధ నగరాల్లో ఉన్న పరిశ్రమలు, కంపెనీలకు పంపుతామని అలాగే కర్నూలు నగరంలో ఐటీ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నగరంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని నేను ఎమ్మెల్యే అయిన తరువాత అదనంగా సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మాణం చేపట్టి నగరానికి ఇతర జలాశయాల నుంచి పైప్‌లైన్ నిర్మాణం నిర్మించి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. అలాగే నగరంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నందున సమస్య పరిష్కారం కోసం ఐఐటీ నుండి నిపుణులను పిలిపించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సెర్ఫ్ సీఈవోగా పనిచేసిన అనుభవంతో మహిళలకు ఇంటి వద్ద నుంచే ఆదాయాన్ని పెంచుకునే విధంగా యూనిట్లును ఏర్పాటు చేస్తామని, పేద పిల్లలు, ప్రతిభ ఉన్న పిల్లలు ఉన్నత చదువులు చదవడానికి నగరంలో స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేస్తామని, కర్నూలును అభివృద్ధి, సంక్షేమం ఆదర్శం అంటూ ముందుకు సాగుతామని ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరు పొందాలని తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఇంతియాజ్ కోరారు. ముస్లింలకు బీజేపీ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్‌ను తీసివేస్తామని ప్రచారం చేస్తుందని కాని జగన్‌మోహన్‌రెడ్డి 4శాతానికి అదనంగా ఇచ్చి ముస్లింల పురోభివృద్ధికి తోడ్పుతానని హామీ ఇచ్చారన్నారు. అలాగే శనివారం కర్నూలు నగర మొబైల్‌షాప్ ఓనర్స్ మరియు టెక్నిషియన్లు అలాగే దూదేకుల పింజరి సంఘం వారు ఏఎండి ఇంతియాజ్‌ను కలిసి ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## శాంతియుతంగా నిష్పక్షపాతంగా

# ఎన్నికల విధులు నిర్వర్తించండి

**- నేర చరిత్ర కలిగిన వారిపై కఠినంగా వ్యవహారించండి-స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా**



**నంద్యాల, మే 4, ప్రభాతవార్తప్రతినిధి:** లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా స్వేచ్ఛాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పోలీస్ అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణ భద్రత చర్యలపై స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా అదనపు డీజీ (లా అండ్ అర్డర్) శంఖబ్రత బాగ్చి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా.కె శ్రీనివాసులు, పోలీస్ పరిశీలకులు హమాన్సు శంకర్ త్రివేది, కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు, జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పోలీస్‌స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ సాధారణ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఏదో ఒక పార్టీకి సపోర్టు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అందరు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. నేర చరిత్ర కలిగిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడమే కాకుండా వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠినంగా వ్యవహారించాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి వారైనా వదిలిపెట్టకుండా సబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ తరువాత ఈవిఎం యంత్రాలను తరలించే వాహనాలు మధ్యలో ఎక్కడా అగకుండా నేరుగా స్ట్రాంగ్ రూంకే చేర్చాలన్నారు. పైలెట్ కాన్వాయ్ వెనుక రివర్స్ కెమెరా ఉండాలని అందులో ఈవిఎం యంత్రాలను తరలించే వాహనాల దృశ్యాలు పూర్తిగా రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో ఎటువంటి అసత్య ప్రచారాలు జరగకుండా వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. అంతకు మందు జిల్లా కలెక్టరు ఎస్పీ, జిల్లాలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ కె ప్రవీన్ కుమార్, ఎస్‌డిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయం



**దేవనకొండ,మే 4,ప్రభాతవార్త :** ఏపిలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆద్వర్యంలో తెదేపా కార్యాలయం నందు తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు,మండల తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడ్ మరియు ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజుల గెలుపు కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,నాయకులు ఉచ్చీరప్ప,మల్లికార్జునగౌడ్,మలకన్న,బండ్లయ్య,రాజగోపాల్‌గౌడ్,మస్తాన్,శ్రీనివాసులు,కాసీం,వెంకట్‌రాముడ ు,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే ఎస్‌సిలకు న్యాయం : కెఈ శ్యాంబాబు



**మద్దికెర,మే 4,ప్రభాతవార్త :** తెదేపాతోనే ఎస్‌సిలకు సమన్యాయం జరుగుతుందని తెదేపా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ శ్యాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దికెర మండలానికి నీటికొరత లేకుండ చేసిన తెదేపాదేనని మండలంలో రోడ్లు విద్యుత్ సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కల్లిబొల్లి మాటలు చెబుతుందన్నారు. త్వరలో సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పురుషొత్తం చౌదరి,గూడూరు ధనుంజయ,దివాకర్‌గౌడ్,సుభాష్ చంద్ర,పారా రాఘవేంద్ర, ఆనంద్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును నమ్మి మోసపోవద్దు..:-ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**పెద్దకడుబూరు,మే 4,ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రంగాపురం,చిన్నకడుబూరు, మేకడోన, నౌలకల్, ముచ్చుగిరి,గవిగట్టు,బాపులదొడ్డి, పీకలబెట్ట ,పులికనుమ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు చేతకాని హామీలతో ముందు కొస్తున్నారని గత 2014లో కూడా ఇలాంటి హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు ఇచ్చిన హామీలకు రూ.8లక్షలకోట్ల బడ్జెట్ కూడా సరిపోదని అలాంటప్పుడు హామీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. సిఎం జగన్ ప్రజలకు చేసేవే చెప్పారని ప్రజలను మోసం చేయడం వైఎస్ కుటుంబానికి తెలియదన్నారు. టిడిపి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి వైసిపి పార్టీలో ఉన్నప్పుడు సముచిత స్థానం ఇచ్చామని ఇప్పుడు టిడిపిలో చేరి వైసిపిని విమర్శిస్తున్నారన్నారు. ఇలా కులాల పేరు తో వచ్చే నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు పురుషోత్తం రెడ్డి,రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, గజేంద్రరెడ్డి, రవిచంద్రరెడ్డి, చంద్రశేఖర్ ఆచారి,చిన్నకడుబూరు వైసిపి నాయకులు జాము మూకయ్య,జాము అంజినయ్య,మాధవరెడ్డి,నారాయణ, లక్ష్మన్న,మేకడోన వైసిపి నాయకులు నారాయణస్వామి,షేర్‌ఖాన్ పటేల్,యోగేంద్ర,నౌలకల్ వైసిపి నాయకులు నరేష్‌కుమార్, హనుమంతు, నాగరాజు,రామాంజి,ముచ్చుగిరి వైసిపి నాయకులు హనుమంతు,నాగప్ప, సురేష్,గవిగట్టు వైసిపి నాయకులు నాగరాజు,గాదిరెడ్డి,అయ్యప్ప,పీకలబెట్ట వైసిపి నాయకులు మూలింటి మూకరెడ్డి, వీరేష్,ఈరన్న,బాపులదొడ్డి వైసిపి నాయకులు మహదేవప్ప,డీలర్ మహదేవ,అయ్యప్ప,నర్సి రెడ్డి, పులికనుమ వైసిపి నాయకులు చిన్నమహదేవ,పెద్ద మహదేవ,నల్లారెడ్డి,తిమ్మప్ప పాల్గొన్నారు.

## కాంగ్రెస్సులో చేరికలు



**నందికొట్కూరు,మే 4,ప్రభాతవార్త:** జూపాడుబంగ్లా మండల పరిధిలోని 80.బన్నూరు గ్రామానికి చెందిన పలువురు తాటిపాడు ఉస్మాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్సులో పలువురు చేరారు. అలాగే మిడుతూరు మండలం నుండి తిమ్మాపురం గ్రామం నుండి, పట్టణంలోని నాలుగవ వార్డులో కాంగ్రెస్సు అధికార ప్రతినిధి షరీప్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్సు తీర్థం పుచ్చుకున్నారు. శనివారం పార్టీ కార్యాలంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్మానించారు. ఈ కార్యక్రమంలో బుషిగౌడు,జి.శ్రీరాములు, దావీదు,సుందర్‌రావు, ప్రభాకర్, చెంచుకుంటన్న, నాగబూషణం తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ప్రత్యేక క్యాజువల్ సెలవు

**నంద్యాల విద్య, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల కోలాహాలం మొదలయింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎన్నికల విధుల డ్యూటీలు వచ్చాయి. రెండు విడతలుగా శిక్షణా తరగతులు కూడ పూర్తి అయ్యాయి. ఈనెల 12, 13 తేదిల్లో విధులకు హాజరుకావాల్సి ఉంది. పిఓ, ఏపిఓలు ఉత్తర్వులు అందుకున్న అధికారులు ఫెలిసిటేషన్ సెంటర్‌కు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక క్యాజువల్ సెలవును జిఓనం.845ను శనివారం ముఖేష్‌కుమార్ మీనా విడుదల చేశారు. ఈమేరకు పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు వాటిని వినియోగంలో తెచ్చేవిధంగా ఓటు వేయాల్సి ఉంటుంది. ఓట వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. ఈనెల 5, 6, 7, 8 తేదిల్లో పనిచేసే జిల్లాల్లోనే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. దాదాపు ఐదు లక్షలకు పైగా ఎన్నికల విధుల్లో ఉద్యోగులు ఉన్నారు. 4.50 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ కోసం అంగన్‌వాడీలతో సహా ధరఖాస్తులు చేసుకున్నారు. ఉద్యోగులు పనిచేసే చోటే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్న ఈసి అదేశాల మేరకు జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టారు. పోస్టల్ బ్యాలెట్ తీసుకున్నటువంటి వారు గజిటెడ్ అధికారి సంతకంతో 13-బి, 13-సి కవర్లలో పెట్టి సీల్ వేసి అక్కడ ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి చిరునామా రాసి బాక్స్‌లో వేయాలి. అభ్యర్థి పేరుకేదురుగా టిక్కు కొట్టాలి. ఆ టిక్కు మార్కు పైగీతకు, కింది గీతకు తగిలినా ఆ ఓటు చెల్లదు.జాగ్రత్తగా ఓటు వేయాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.

## 9న బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం



**ఆదోనిటౌన్, మే04, ప్రభాతవార్త;** ఈనెల 9వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఆదోని పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నఖాతే శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం వారు నఖాతే శ్యామ్ గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ పెద్దల ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని బ్రాహ్మణ సోదర, సోదరీమణులు అందరూ తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెల్లాల మధుసూదనశర్మ, దేశాయ్ గిరి, నఖాతే శ్రీధర్, దేశాయ్ చక్రధర్, గరుడాద్రి దత్తాత్రేయశర్మ, భీమ్‌సేనరావు పాల్గొన్నారు.

## పింఛన్ దారుల నుండి ప్రశంసలు అందుకున్న బ్యాంక్ మేనేజర్




**నందికొట్కూరు,మే 4,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే వృద్ధాప్య, వితంతు పించన్లను ఎన్నికల సంధర్భంగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో జమచేసింది. పించన్ మీద ఆధారపడ్డవారు శనివారం సుబ్బారావుపేట బ్రాంచి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తమ డబ్బులు తీసుకునేందుకు 45.6 డిగ్రీల మండుటెండలో ఆయాసపడుతు వృద్దులు, వితంతువులు, కొంత మంది వికలాంగులు బ్యాంకు వద్దకు చేరుకొని మా ఖాతాలో డబ్బులు పడ్డాయా ఉంటే ఇవ్వండి అంటూ కౌంటర్ల వద్ద పాస్ పుస్తకాలతో గుమికూడారు. ఇది గమనించిన బ్యాంక్ మేనేజర్ జహీర్ అహ్మద్ వెంటనే పించన్లు ఇచ్చేందుకు వృద్దుల, వికలాంగుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పించన్ ఇవ్వడమే కాకుండా వారందరికి నీటి, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు అందజేసి ప్రశాంతంగా పించన్ తీసుకోండని వారికి అందజేశారు. దీంతో వృద్దులు, వికలాంగులు మేనేజర్‌పై ప్రశంసలు కురిపించారు.

## యుజి కోర్సుల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల

**కర్నూలు విద్య, మే 4, ప్రభాతవార్త :** సిల్వర్ జూబ్లి కళాశాలలో యూజి కోర్సుల ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ జారీచేయడం జరిగిందని క్లస్టర్ లీడ్ కళాశాల అయిన సిల్వర్ జూబ్లి కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి యూజి కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ధరఖాస్తులు అన్‌లైన్‌లో అప్లయిచేయడానికి 04-05-2024 నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళావాల ప్రిన్సిపాల్ డా. వైవి సుబ్రమణ్య కుమార్ తెలిపారు.

## వనముల వెంకటేశ్వర్లు మృతి పట్ల రాజకీయనాయకులు సంతాపం



**పగిడ్యాల, మే 4,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్త వనముల వెంకటేశ్వర్లు (80) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందారు. అస్వస్థతకు గురికావడంతో వారం రోజుల క్రితం కర్నూలు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించామనీ చికిత్సపొందుతూ మృతి చెందినట్లు కుటుంసభ్యులు తెలిపారు. ఆయనభౌతిక కాయాన్ని స్వగ్రామానికి తరలించారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో వనముల వెంకటేశ్వర్లు స్వగ్రామానికి శనివారం మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న.దొంతుల వెంకటేశ్వర్లు, మద్దిలేటిరెడ్డి తదితరులు వెళ్లి కుటుంబసభ్యులను పరమార్శించి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఆయన మృతి తీరనిలోటని మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకు తమప్రగాఢసానుభూతి తెలిపారు.

**కళాకారుడు వనముల వెంకటేశ్వర్లు మృతిపట్ల కళాకారులు సంతాపం :** కళాకారుడు వనముల వెంకటేశ్వర్లు మృతి పట్ల కళాకారులు గుంపుల నాగేశ్వరయ్య, చిన్న వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు. కళాకారుడు మృతి తీరని లోటన్నారు. సమయం దొరుకుతే చాలు పాటలు ఆలపించేవార్నారు. ఆమర భార్య కన్నమ్మ కూడాను జానపద గాయకురాలుఅన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహస్వామి నాటకంలో నరసింహాస్వామి పాత్రధరించి ప్రేక్షకులను మెప్పించేవారనీ గుంపుల నాగేశ్వరయ్యతెలిపారు. తాను ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు నరసింహాస్వామి పాత్ర దరించేవారమనీ తెలిపారు. మంచితనానికి మారుపేరనీ, వివాదరహితుడనీ రాజకీయాలకన్నా నాటకరంగంపై ఎంతో అసక్తిగల కళాకారుడనీ వెంకటేశ్వర్లు తనకున్న అనుబంధాన్ని గుంపుల నాగేశ్వరయ్య తెలిపారు.